అలంపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి

• ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి
• కలుకుంట్లలో జీపీ భవనం ప్రారంభం

కలుకుంట్లలో మాట్లాడుతున్నఎమ్మెల్సీచల్లా వెం కట్రామిరెడ్డి

మానవపాడు, జనవరి 23: అలంపూర్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తామని ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కలుకుంట్లలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ముఖ్యఅతిథిగా హాజరై మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా పంచాయతీ వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శిని సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధికి గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తామన్నారు. గ్రామాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. ఎమ్మెల్సీ నిధులతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. నూతన భవనం అద్భుతంగా నిర్మించారని,పం చాయతీకివచ్చే నిధులను అభివృద్ధి పనులకు వినియోగించుకోవాలన్నారు.

ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని, అందుకు తగినట్టుగానే నిధులను కేటాయించిందన్నారు. దీంతో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందాయని, మరింత అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సర్పంచ్ ఆత్మలింగారెడ్డి, ఎంపీపీ అశోక్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శంకర్‌రెడ్డి, ఆంజనేయులుగౌడ్, నాగేశ్వర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆయా గ్రామాలసర ్పంచులు,ఎం పీటీసీలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నాయకుడికి నివాళి

నివాళులర్పించిన ంతాపం్ర పకటిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

ధరూరు, జనవరి 23 : కార్యకర్తలను బీఆర్ఎస్ పార్టీ కంటికి రెప్పలా చూసుకుంటుందని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని అల్వాల్‌పాడు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బిజ్వారం నర్సిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండ్ల మంగళవారం గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను ఓదార్చి పార్థీవదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు.. కార్యక్రమంలో సర్పంచ్ వీరన్నగౌడ్, ఎంపీపీ ప్రతాపగౌడ్, బీఆర్ఎస్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

ఉండవెల్లి, జనవరి 23: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని కేంద్ర బృందం సభ్యులు సీహెచ్‌వో అబ్దుల్‌వసీ వైద్యసిబ్బందికి సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కేంద్ర బృందం సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతినెలా 10వ తేదీన ఓపీని ఆన్‌లైన్‌లో నమోదు చేసి వాటికి సంబంధించిన మందుల పంపిణీని రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్,మ క్సూద్,ఎం ఎల్‌హెచ్‌పీస ంధ్య, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం

అయిజ, జనవరి 23: పట్టణంలోని పలు వార్డుల్లో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ దేవన్న పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని వార్డుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రధానంగా తాగునీటి సరఫరా, వీధిదీపాలు, పారిశుధ్య నిర్వహణ, డ్రైనేజీ శుభ్రత రహదారుల శుభ్రత వంటి అంశాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయల వ్యాపారులు మిగిలిన కూరగాయలను రోడ్లపై వేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైనేజీల్లో చెత్తను వేయడంతో మురుగునీటి పారుదలకు అడ్డంకిగా మారడంతో మురుగు నిలిచిపోయి దుర్గంధం వస్తుందని, దీంతో పట్టణ ప్రజలు ఇబ్బందులు పడుతారని తెలిపారు. ప్రజలు ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. చెత్త సేకరించే ఆటోలు ప్రతిరోజూ వార్డుల్లో పర్యటించేలా చూడాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. డివైడర్‌పై నాటిన మొక్కలకు నీరు పుష్కలంగా అందించాలన్నారు. మొక్కలు ఎండకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్అ ధికారులు, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీవారి రథోత్సవం

శ్రీవారి రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

ఇటిక్యాల, జనవరి 23: మండలంలోని పెద్దదిన్నెలో శ్రీవారి రథోత్సవం వైభవంగా నిర్వహించారు. లక్ష్మీ వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రాత్రి శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి రథోత్సవంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. వేదపండితుల మంత్రోచ్చారణలు, భక్తుల గోవిందనామస్మరణలు, భాజాభజంత్రీలు, మేళ తాళాలు, భజన బృందాల భక్తికీర్తలు, చిన్నారుల కోలాటాల మధ్య శ్రీవారు రథోత్సవంపై విహరించారు. అంతకుముందు వేదపండితుల మధ్య హోమం నిర్వహించి శ్రీవారిని శేష వాహనంపై ఊరేగించారు. రథోత్సవాన్ని తిలకించేందుకు పరిసర గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జయసింహ, గ్రామపెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు
ఆత్మకూరు
O.S.No.173 of 2023
సాక లక్ష్మీదేవమ్మ మరియు ఇతరులు ... **వాదులు**
మరియు
తహశీల్దార్, కొత్తకోట
Whom so ever it may Concern ... **ప్రతివాదులు**
నోటీసు
వాదులు సాక లక్ష్మీ దేవమ్మ, సాక కిష్టయ్య, సాక శ్రీలక్ష్మీ సాక యాదయ్య, సాక శేఖర్, మరియు సాక సరస్వతిల తండ్రిగారైన సాక నారాయణ గారికి సాగర్ పంప్ గ్రామము, హయత్‌నగర్ మండల శివారులోని ప్లాటు కలదు. అతడు మరణించినందున, అతని పేరుపైన ఉన్న ప్లాటు పైన తెలిపిన వాదులు Class-I వారసులుగా హక్కులు కల్గి ఉన్నందున, వాదులు సాక లక్ష్మీ దేవమ్మ, సాక కిష్టయ్య, సాక శ్రీలక్ష్మీ సాక యాదయ్య, సాక శేఖర్ మరియు సాక సరస్వతిలను Class-I వారసులుగా నిర్ధారించుటకు పై దావా దాఖలు చేసియున్నారు. పై దావా తేది 30-01-2024 నాటికి వాయిదా వేయబడినది. కావున ఈ పత్రిక ప్రకటన ద్వారా తెలుపునది ఏమనగా, పై వ్యక్తులు (వాదులు) Class-I వారసులుగా నిర్ణయించుటకు ఏవైనా అభ్యంతరాలు ఉన్నచో పై తెలిపిన కోర్టులో పై తెలిపిన తేదీన హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనంతట కేసు వాదుల పక్షాన తీర్పు చెప్పబడును.
ఇట్లు **కోర్టు వారి అనుమతితో**
MUNAGARI KRISHNAIAH, B.Sc., LL.B.,
ADVOCATE, ATMAKUR
Cell: 9494859596

జిల్లాస్థాయి టాలెంట్ టెస్ట్
విజయవంతం

వనపర్తి టౌన్, జనవరి 23 : జిల్లా కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జిల్లాస్థాయి జనరల్ నాలెడ్జ్ టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు హెచ్ఎం తారాబాయి అన్నారు. క్లాస్‌మేట్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 6-10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఇందులో గెలుపొందిన 6వ తరగతి విద్యార్థికి రూ.600, 7వ తరగతి విద్యార్థికి రూ.700, 8వ తరగతి విద్యార్థికి రూ.800, 9వ తరగతి విద్యార్థికి రూ.900, 10వ తరగతి విద్యార్థికి రూ.1000 నగదు బహుమతులను అందజేసినట్లు ఆమె చెప్పారు. బహుమతులను క్లాస్ మేట్ క్లబ్ నిర్వాహకులు రవిశంకర్, కన్వీనర్ జ్యోతి అందజేశారు. కార్యక్రమంలో నరేశ్‌కుమార్, సరస్వతి పాల్గొన్నారు.

పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించాలి

• వీసీలో కేంద్ర ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియా

వీసీలో పాల్గొన్న వనపర్తికలె క్టర్ తేజస్ నందలాల్ పవార్

అధికారులతో మాట్లాడుతున్నజో గుళాంబ గద్వాలకలె క్టర్ సంతోష్

వనపర్తి, జనవరి 23: రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఈఎస్‌యూఎస్‌యాప్‌ను మరింత ఆధునీకరించినట్లు కలెక్టర్ తేజస్‌నందలాల్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో మంగళవారం వీసీ ద్వారా కేంద్ర ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి ఈఎస్‌యూఎస్ యాప్ నిర్వహణ, పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. అనంతరం కలెక్టర్ జిల్లాలోని నోడల్ అధికారులకు యాప్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈఎస్‌యూఎస్‌యాప్‌ను తెలంగాణ శాసనసభ ఎన్నికల సమయంలోనే ప్రవేశపెట్టారని, అప్పుడు కేవలం జిల్లా కమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్‌లో నమోదు చేసే వారమన్నారు. ప్రస్తుతం ఈ యాప్‌ను ఆధునీకరించారని దీంతో ఎఫ్ఎస్‌టీ సర్వేలెన్స్ స్టాటిస్టికల్ టీం, ఇతర బృందాలు ఈ మొబైల్ యాప్‌ను ఉపయోగించి ఎక్కడ తనిఖీలు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్ , ఇతర సామగ్రి వివరాలు మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్‌లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఒక్కసారి సీజ్ చేసిన వివరాలు ఆదేరోజు రాత్రి 12గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందని తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్లిపోతుందని తెలిపారు. ఈ మొబైల్ యాప్‌పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్థవంతంగా ఉపయోగించే విధంగా అవగాహన కల్పిస్తారని తెలిపారు. వీసీలో ఆదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా అమలు చేయాలి

గద్వాల, జనవరి 23 : ఎన్నికల నియమావళి అమలులో ఉన్న సమయంలో పట్టుబడిన డబ్బు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజన్ మానిటరింగ్ సిస్టమ్ పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సంతోష్ పతారియా తెలిపారు. ఎన్నికలు, నోడల్ అధికారుల పాత్ర తదితర అంశాలపై మంగళవారం న్యూఢిల్లీ నుంచి వీసీ నిర్వహించగా జోగుళాంబ గద్వాల జిల్లా నుంచి కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్లు శ్రీనివాసులు, అపూర్వచౌహాన్ పాల్గొన్నారు. ఎన్నికల సమయంలో పట్టుకునే నగదు, మద్యానికి సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించినట్లు తెలిపారు. ఎన్నికల్లో మద్యం, డబ్బు సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను యాప్‌లో పొందుపర్చుతున్నట్లు చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికల్లో రూపొందించిన క్యూర్‌కోడ్‌ను లక్షా38వేల మంది వినియోగించుకున్నట్లు చెప్పారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల తర్వాత ఈ యాప్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి అందు బాటులోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు. అనంతరం కలెక్టర్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటికల్ సర్వేలియన్స్ టీం సభ్యులతో అసెంబ్లీ ఎన్నికల తరహాలో హౌస్‌ఆఫ్ పార్లమెంట్ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. మోడల్‌కోడ్‌ఆఫ్ కండక్ట్ నిబంధనల ప్రకారం అధికారులు నడుచుకోవాలని ఆదేశించారు.కార్యక్రమంలో ఆర్డీవో చంద్రకళ, సిబ్బంది నరేశ్, జిల్లా నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సమాజసేవకుపా టుపడాలి

• వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

మాట్లాడుతున్న జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి

వనపర్తి,జనవరి 23 : జీవితంలో ప్రతిఒక్కరూ సంపాదనే ధ్యేయంగానే కాకుండా, సమాజసేవకు కూడా పాటుపడాలని జెడ్పీ చైర్మన్ లోకనాథ్‌రెడ్డి సూచించారు. జిల్లా కేంద్రంలోని హరిజనవాడ హైస్కూల్‌లో మంగళవారం నిర్వహించిన గంథం చిన్న బాలయ్య సంస్మరణ సభకు జెడ్పీ చైర్మన్ హాజరై మాట్లాడారు. బాలయ్య సంపాదించిన డబ్బులను విద్య, పేదలకు ఎక్కువగా ఖర్చు చేసేవారని, చాలామందికి ఉపాధి చూపించాడన్నారు. ఈ ప్రాంతంలోని చాలా మంది నిరుపేద విద్యార్థులకు చదువుకోవడానికి సహకరించారన్నారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ చైర్మన్ గంథం నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో పనిచేస్తేనే గుర్తింపు

గద్వాలటౌన్, జనవరి 23 : అంకితభావంతో పనిచేసినప్పుడే సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఇంటర్ నోడల్ అధికారి హృదయరాజు అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ల ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్, పోస్టర్లు విడుదల చేశారు. కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు కురుమూర్తి, కలీముల్లా, వెంకట కృష్ణారెడ్డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

వడ్డేపల్లి, జనవరి 23: రాష్ట్రస్థాయిలో నిర్వహించనున్న సైన్స్‌ఫేర్‌కు జిల్లా నుంచి పది ప్రదర్శనలు ఎంపిక కాగా.. శాంతినగర్ శివశివాణి పాఠశాల విద్యార్థి కొంకలకు చెందిన ఈశ్వర్ జూనియర్ విభాగానికి ఎంపికయ్యాడని పాఠశాల మేనేజ్ మెంట్ ఈశ్వరి తెలిపారు. స్మార్ట్‌హౌస్ రూపొందించడంలో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థిని మేనేజ్‌మెంట్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

కాంగ్రెస్‌కు హిందువులు ఓటేయ్యలేదా?

గద్వాలటౌన్, జనవరి 23 : కాంగ్రెస్‌కు హిందువులు ఓటేయ్యలేదా అంటూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి ప్రశ్నించారు. జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అయోధ్యలో బాలరాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠపై కాంగ్రెస్‌కు ఎందుకంత వివక్షత అన్నారు. దేశవ్యాప్తంగా పండుగ చేసుకుంటుంటే కాంగ్రెస్ మాత్రం నీచ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. సెక్యులర్ పార్టీ మాది అని చెప్పుకుంటున్న కాంగ్రెస్‌కు హిందువుల మనోభావాలు పట్టవా అన్నారు. పార్టీలో ఉన్న నాయకులు, కార్యకర్తలు సిగ్గుపడాలని ధ్వజమెత్తారు. సమావేశంలో రవికుమార్, రామాంజనేయులు, దేవదాస్, నర్సింహ పాల్గొన్నారు.

రాములోరి శోభాయాత్రలో ఘర్షణ

రాజోళి, జనవరి 23: అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవ సందర్భంగా గ్రామాల్లో రాములోరి ఉత్సవ ఊరేగింపులో భాగంగా మండలంలోని పెద్ద ధన్వాడలో ఇరువర్గాలకు ఘర్షణ చోటుచేసుకున్నది. ఎస్సై అబ్దుల్ ఖాదర్ కథనం ప్రకారం.. సోమవారం రాత్రి10:30 గంటల సమయంలో శోభాయాత్ర జరుగుతుండగా మారెమ్మ ఆలయం వద్ద పూజ చేసి వస్తుండగా తిమ్మోజీ అనే వ్యక్తి ఊరేగింపు వాహనంపై రాళ్లు వేస్తూ అడ్డుకోవడంతో ఇరువర్గాలకు ఘర్షణ చోటుచేసుకున్నది. ఈ విషయంపై ఓవర్గం వారు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదులో భాగంగా తిమ్మోజీ మరో నలుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై అబ్దుల్‌ఖాదర్ తెలిపారు.

బేధాలను వీడినప్పుడే దేశాభివృద్ధి

గద్వాలటౌన్, జనవరి 23 : కులమతాలు అనే బేధాలను వీడినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని పద్మశ్రీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జయమిత్రా సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో 'సాహిత్యం సమాజ బంధం' అనే అంశంపై సదస్సును నిర్వహించారు. సదస్సుకు ఆయనతో పాటు ఆచార్య చెన్నకేశవరెడ్డి వక్తలుగా హాజరయ్యారు. అనంతరం ఇనాక్‌ను ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌పాషా, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటరెడ్డి, మహిళా డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్, శ్రీపతినాయుడు పాల్గొన్నారు.

భూసేకరణ వివరాలు 'ధరణి'లో మార్కింగ్ చేయాలి

• వనపర్తి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, జనవరి 23 : జిల్లాలో కొనసాగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పూర్తయిన భూసేకరణ వివరాలను ధరణి పోర్టల్‌లో మార్కింగ్ చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో భూ సేకరణ, పునరావాసం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పరిధిలో సంబంధిత తాసీల్దార్లు ఆర్‌అండ్‌ఆర్ కొంకలపల్లి, బండారావిపాకుల సెంటర్లలో స్కూల్ బిల్డింగ్స్ కోసం అనువైన స్థలం ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. ఆదేవిధంగా గోపాల్‌దిన్నె రిజార్వాయర్ పురోగతిపై ఇరిగేషన్ ఎస్ఈతో సమీక్షించారు. రెండేళ్ల కిందట చేపట్టిన గణప సముద్రం, బుద్ధారం, ఖాన్ చెరువు రిజర్వాయర్లకు సంబంధించి పురోగతి పనులను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా రిజర్వాయర్ల ఫీల్డ్‌లో ఉన్న సమస్యలు తొలగించి, ల్యాండ్ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రాజెక్టుల భూ సేకరణ వివరాలను ధరణి పోర్టల్‌లో మార్కింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. కోర్టు కేసులకు సంబంధించి సకాలంలో పారావైజ్, రిమార్క్స్, కౌంటర్స్ సూచనలు సకాలంలో పంపి న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, ఎస్డీసీ సీహెచ్ వెంకటేశ్వర్లు, నీటి పారుదల, పంచాయతీరాజ్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు పూర్తిచేయాలి

వనపర్తి టౌన్, జనవరి 23 : గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులకు సూచించారు. మంగళవారం అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, తిరుపతిరావు, పోలీస్ అధికారులతో కలిసి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అద్భుతంగా ఉండాలని అధికారులకు సూచించారు. వేడుకకు అవసరమైన వేదిక, స్టాల్స్, ప్రజలు కూర్చోవడానికి చెర్స్, పోలీస్ పరేడ్ నిర్వహణ వంటి ఏర్పాట్లను పరిశీలించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు మైదానాన్ని సిద్ధం చేయాలని సూచించారు.

రోడ్డు భద్రతా నియమాలను పాటించాలి: ఎస్పీ రితి రాజ్

గద్వాల అర్బన్, జనవరి 23 : రోడ్డు భద్రతా నియమాలను పాటించడంతో ప్రమాదాలు తగ్గించవచ్చని ఎస్పీ రితి రాజ్ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకొని రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఎస్పీ పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ క్రమంలో మంగళవారం గద్వాల టౌన్‌లో శ్రీకాంత్, గద్వాల రూరల్‌లో ఆనంద్, ధరూర్‌లో శివానంద గౌడ్, మల్దకల్‌లో కల్యాణ్‌రావు వాహనదారులకు పువ్వులు అందజేసి అవగాహన కల్పించారు. బైక్ వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

పెబ్బేరు, జనవరి 23 : వ్యాపారం కోసం చేసిన అప్పులు ఓ యువకుడి ప్రాణాలు తీశాయి. పెబ్బేరు మండలం పాతపల్లిలో జరిగిన ఈ ఘటనకు సంబంధించి మంగళవారం ఎస్సై జగదీశ్వర్ వివరాలు తెలిపారు. ఎనుముల కరుణాకర్ (27) పెబ్బేరులో చిన్న బట్టల షాపు నిర్వహించేందుకు పలువురి వద్ద అప్పులు చేశాడు. వ్యాపారం సరిగా సాగక పోవడం, అప్పుల బాధ ఎక్కువ కావడంతో తీర్చలేక సోమవారం గ్రామ సమీపంలో క్రిమిసంహారక మందు తాగి, తాను చనిపోతున్నట్లు స్నేహితుడు అరవింద్‌కు ఫోన్‌లో చెప్పాడు. వెంటనే తల్లిదండ్రులు అక్కడికి చేరుకొని అతడిని వనపర్తి ఏరియా దవాఖానకు తరలించగా, పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఉస్మానియా దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఆరుద్ర నక్షత్ర పూజలు

కొత్తకోట, జనవరి 23 : మండలంలోని కానాయపల్లి స్టేజీ సమీపంలోని దత్త కోటిలింగేశ్వర ఆలయంలో మంగళవారం శివుడి జన్మ నక్షత్రం సందర్భంగా ఆరుద్ర నక్షత్ర పూజలు నిర్వహించారు. కోటిలింగేశ్వర స్వామికి ఏకరుద్రాభిషేకం, మహాగణపతి, పంచామృతాభిషేకాలు చేశారు.

బాలికల చదువు.. ఉన్నతికి మార్గం

• అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

వనపర్తి, జనవరి 23 : బాలికల చదువు వారి ఉన్నత మార్గాలకు నెలవుగా మారుతుందని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ పేర్కొన్నారు. జిల్లాలోని మహిళా, సంక్షేమ సాధికారిక కేంద్రంలోని బాలసదనం ఆవరణలో జాతీయ బాలికా దినం వారోత్సవాల్లో భాగంగా మంగళవారం అదనపు కలెక్టర్ మొక్క నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి సంరక్షిస్తే భవిష్యత్‌లో అందరికీ ఉప యోగకరంగా మారుతాయన్నారు. అలాగే ప్రతి బాలికను బాగా చదివిస్తే రేపటి తన భవిష్యత్‌లో తన కుటుంబం, దేశానికి కూడా మంచి పేరు తీసుకొస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఉమామహేశ్వర్‌రెడ్డి, సీడీపీవోస్ కృష్ణచైతన్య,లక్ష్మమ్మ, భారతి, డిస్ట్రిక్ మిషన్ కో ఆర్డినేటర్ భాస్కర్, డీసీపీయూ రాంబాబు, సిబ్బంది, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

మొక్కను నాటుతున్న అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్

విద్యలో రాణించాలి

• నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్

కొత్తకోట,జనవరి 23 : విద్యార్థినులు విద్యలో రాణించి ఉన్నతస్థానానికి ఎదగాలని నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం సాయంత్రం కొత్తకోట పట్టణంలోని క్యూఆర్ పంక్షన్ హాల్‌లో ఉర్దూ మీడియం పదో తరగతి విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ పుస్తకాలను అందజేసి మాట్లాడారు. పదో తరగతిలో విద్యార్థులు మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతులు తేవాలని సూచించారు. కార్యక్రమంలో జుబేర్, సయ్యద్, ఎంఏ రహీం, ఎండీ కలిక్, ఎండీ ఖదీర్‌ఖాన్, మోసిన్, కరీం, సయ్యద్ నవీల్, ఖదీర్ పాల్గొన్నారు.

ఆలయ భూముల పరిశీలన

వడ్డేపల్లి, జనవరి 23: మండలంలోని బుడమోర్సుకు చెందిన ఆంజనేయస్వామి ఆలయానికి సంబంధించిన భూములను దేవాదాయ శాఖ అధికారులు మంగళవారం పరిశీలించారు. సర్వేనెంబర్ 79భూముల విషయంలో ఆలయానికి అనుకూలంగా హైకోర్టు తీర్పు ఇవ్వగా.. దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వరి పరిశీలించారు. ఇన్నాళ్లు సాగులో లేనందున కంపచెట్లు పెరిగాయని శుభ్రం చేయించాలని గ్రామస్తులు అధికారులను కోరారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. కార్యక్రమంలో ఎండోమెంట్ సిబ్బంది కవిత, తిరుపతి, గ్రామస్తులు లక్ష్మీకాంత్, బాలన్న, రాముడు, వెంకటేశ్వర్లు, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

శ్రమను గుర్తెరిగి చదువుకోవాలి

గట్టు, జనవరి 23 : తమ చదువుల కోసం తల్లిదండ్రులు పడుతున్న శ్రమను గుర్తెరిగి చదువుకోవడాన్ని ప్రతి విద్యార్థి బాధ్యతగా తీసుకోవాలని ఎంవీ ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆలూరులో పది విద్యార్థులతో ఎంపీపీ విజయ్‌కుమార్ మంగళవారం నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమానికి ఆయన హాజరై విద్యాభివృద్ధికి ఎంపీపీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం ఎంపీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ ప్రతి పాఠశాల పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి 10జీపీఏ సాధించడానికి కృషిచేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో కొండారెడ్డి, ఉపాధ్యాయుడు భాస్కర్ పాపన్న, ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, పీఎస్ తిమ్మన్‌గౌడ్, ఐసీపీఎస్ అధికారిణి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేతాజీ పోరాటం స్ఫూర్తి దాయకం

గద్వాలటౌన్, జనవరి 23 : స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చేసిన పోరాటం దేశప్రజలకు స్ఫూర్తిదాయకమని ఎంఏఎల్‌డీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కలందర్‌పాషా, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సంపత్‌కుమార్ అన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాలల్లో నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే రాజీవ్‌మార్గ్‌లోని నేతాజీ విగ్రహానికి బీజేపీ నాయకులు, ఏబీవీపీ విద్యార్థులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజోళి మండలంలో..

రాజోళి, జనవరి 23: మండలకేంద్రంలోని అడివేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో జైశ్రీరామ్ సేవా సమితి ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గ్రామస్తులు, జైశ్రీరామ్ సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

వనపర్తి మండంలో..

వనపర్తి టౌన్, జనవరి 23 : నేతాజీ సుభాష్ చంద్రబోజ్ జయంతిని మంగళవారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాలయం వద్ద ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాశ్, కవి పండితులు గిరిరాజాచారి, వ్యాఖ్యాత నాయకంటి నర్సింహశర్మ, మండ్ల దేవన్న నాయుడు, బండలయ్య, పరమేశ్వరాచారి, మాధవాచారి, సత్యంచారి, వేణుచారి నాగారాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఉండవెల్లి మండలంలో..

ఉండవెల్లి, జనవరి 23: మండలం కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ సుభాశ్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్ఎం హేమలత, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మద్దిలేటి, అరుణప్రభావతి, రమాదేవి, అబ్దుల్ రషీద్, నాగర్జున పాల్గొన్నారు.

అయిజ మండలంలో..

అయిజ, జనవరి 23: మండలంలోని ఉత్తనూరులో నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

పెబ్బేరు మండలంలో..

పెబ్బేరు, జనవరి 23 : స్వాతంత్ర్య వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం పెబ్బేరులో ఘనంగా నిర్వహించారు. స్థానిక సుభాష్ కూడలిలోని ఆయన విగ్రహానికి పలువురు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేతాజీ మరణం లేని మహానుభావుడని వర్ణించారు.

ఉత్తనూరులో నివాళులర్పిస్తున్న గ్రామస్తులు

ఉండవెల్లిలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు



పెబ్బేరులో నేతాజీకిని వాళులర్పిస్తున్న ప్రజలు

ఎంఏఎల్‌డీ కళాశాలలో నివాళులర్పిస్తున్న అధ్యాపకులు